మీ గళం.. మా కలం...!
# నమస్తే హైదరాబాద్
www.namasthehyderabad.in
తెలుగు దిన పత్రిక
రంగా రెడ్డి సంపుటి : 14 సంచిక :24 ఎడిటర్: గొడిశాల సోమయ్య ఆదివారం 29-06-2025 పేజీలు :8 వెల : 3 రూ

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దినపత్రికకు
తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## తెలంగాణలో అమిత్ షా పర్యటన



నిజామాబాద్: కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. రేపు(ఆదివారం) నిజామాబాద్‌లో పలు కార్యక్రమాల్లో అమిత్ షా పాల్గొననున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారైంది. అమిత్ షా పర్యటన సందర్భంగా పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రేపు(ఆదివారం) ఉదయం 11:25లకు గుజరాత్‌లోని అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట ఎయిర్‌పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు. మధ్యాహ్నం 1:45కు బేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అక్కడి నుంచి వినాయక్‌నగర్‌లోని జాతీయ పసుపు బోర్డు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని అమిత్ షా ప్రారంభించనున్నారు.మధ్యాహ్నం 2 గంటల నుంచి 2:30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఆయన ఉండనున్నారు. 2:35కు నిజామాబాద్ కంటేశ్వర్ క్రాస్ రోడ్‌లో ఏర్పాటు చేసిన దివంగత మాజీ మంత్రి ధర్మపూరి శ్రీనివాస్ విగ్రహాన్ని అమిత్ షా ఆవిష్కరించనున్నారు. 2: 45 నిమిషాల నుంచి 4గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్‌లో జరిగే కిసాన్ మహాసభలో అమిత్ షా పాల్గొంటారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు అమిత్ షా చేరుకుంటారు.

## ప్రజాస్వామ్యంలో

### భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదు: కేటీఆర్



హైదరాబాద్: తెలంగాణలో ఆరాచకత్వం పెట్రేగిపోతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆరోపించారు. రేవంత్‌రెడ్డి లాంటి నేతలు ఈ రాష్ట్రాన్ని నడిపిస్తుంటే, అబద్దాలు, దుష్ప్రచారాలుగా సమాజంలో రోజువారి సాధారణ

2లో

# నియోజక వర్గాల పునర్విభజన

## సీఎం రేవంత్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్: 2029లో నియోజకవర్గాల పునర్విభజన జరగబోతోందని.. శేరిలింగంపల్లి 4 నియోజకవర్గాలుగా మారుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చడంలో పీజేఆర్‌ది కీలకపాత్ర అని కొనియాడారు. పీజేఆర్ కృషి వల్లే హైదరాబాద్‌కు గోదావరి, కృష్ణా జలాలు వచ్చాయని ఉద్ఘాటించారు. ఇవాళ(శనివారం) పీజేఆర్ ఫ్లైఓవర్‌ని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. కొండాపూర్–గచ్చిబౌలి మార్గంలో 6 లైన్లతో 1.2 కిలోమీటర్ల ఫ్లైఓవర్‌ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించింది. రూ.182.72 కోట్ల వ్యయంతో నుంచి కొండాపూర్ వరకు ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టింది. పీజేఆర్ ఫ్లైఓవర్‌తో గచ్చిబౌలి చౌరస్తా దగ్గర ట్రాఫిక్ సమస్య తగ్గనుంది. పీజేఆర్ ఫ్లైఓవర్‌ని ప్రారంభించిన అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉపాధి కోసం చాలామంది హైదరాబాద్ వస్తుంటారని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. పేదల నాయకుడిగా పీజేఆర్ గొప్పపేరు సంపాదించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశంసించారు. ప్రజలు ఎప్పుడు పిలిచినా పలికే నాయకుడు పీజేఆర్ అని అభివర్ణించారు. గతంలో పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజ్‌లా కనిపించేదని గుర్తుచేసుకున్నారు. జంటనగరాల్లో 25 ఏళ్లపాటు పీజేఆర్ శకం నడిచిందని గుర్తుచేసుకున్నారు. పీజేఆర్ మంత్రిగా ఉన్నప్పుడే హైటెక్ సిటీకి పునాది పడిందని తెలిపారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. గతంలో హైటెక్ సిటీని ముందుకు తీసుకెళ్లింది చంద్రబాబే అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. భాగ్యనగర అభివృద్ధికి ఎవరూ అడ్డుపడినా ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధిపైనే తమ దృష్టి అని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా మార్చాలని కోరారు. అభివృద్ధిలో స్పష్టమైన ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెచ్చేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను కొందరూ అడ్డుకునే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయం ముసుగులో అవాంతరాలు కల్పిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఇరిగేషన్ శాఖని

## భ్రష్టు పట్టించిన కేసీఆర్ పాలన



హైదరాబాద్: పదేళ్ల కేసీఆర్ పాలనలో ఇరిగేషన్ శాఖని భ్రష్టు పట్టించారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రాజెక్ట్‌లకు మాజీ సీఎం కేసీఆర్ మెయింటనెన్స్ చేయలేదని మండిపడ్డారు. ఇవాళ(శనివారం) జూరాల ప్రాజెక్ట్‌ని మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ నేతలు సందర్శించారు. ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను, 4,8 గేట్స్ ఐరన్ రోప్‌లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో కమీషన్లకు కక్కుర్తి పడ్డారని ఆరోపించారు. భారీ వాహనాలను జూరాలపై నడపటం సేఫ్టీ కాదని ఆనాడే అధికారులు నిర్ధారించారని... కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. జూరాల డ్యామ్‌కు అనుసంధానంగా మరో బ్రిడ్జికి రూ. 100 కోట్లు ఇప్పుడే మంజూరు చేస్తున్నామని ప్రకటించారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. భారీ వాహనాల వల్ల జూరాల ప్రాజెక్ట్‌కు ప్రమాదం ఉందని తెలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తరపున రూ. 100 కోట్లు మరో బ్రిడ్జి నిర్మాణానికి

2లో

## నాగార్జున నిజమైన హీరో.



నగరంలో మరో ఫ్లైఓవర్‌ను ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి. గచ్చిబౌలి ట్రాఫిక్‌ను తగ్గించేందుకు పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రయాణీకులకు అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. హీరో నాగార్జునపై కీలక వ్యాఖ్యలు చేశారు. %చీ% కన్వెన్షన్‌లో 2 ఎకరాల భూమిని.. నాగార్జున స్వచ్ఛందంగా ప్రభుత్వానికి అప్పగించారన్నారు సీఎం రేవంత్. భూమిని అప్పగించిన నాగార్జున నిజమైన హీరో అని కొనియాడారు. నగరంలో చాలా నాలాలు, చెరువులు కబ్జాలకు గురయ్యాయని.. హైడ్రా ద్వారా ఆక్రమణలను తొలగిస్తున్నామన్నారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చాలి. నగరంలో ఆర్టీసీ డీజిల్ బస్సులు ఉండొద్దని నిర్ణయించామని సీఎం రేవంత్ చెప్పారు. వాటిని జిల్లాలకు తరలించాలని అధికారులను ఆదేశించానని తెలిపారు. ఆటోలు కూడా సీఎన్‌జీ, ఎలక్ట్రిక్‌కి మారాలి. ఎలక్ట్రిక్ వాహనాలకు పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తామని సీఎం మాటిచ్చారు. 35సార్లు ఢిల్లీకి వెళ్లి ప్రధాని, కేంద్రమంత్రులను కలిశానన్న సీఎం రేవంత్.. రాష్ట్రానికి చెప్పుకోదగ్గ ప్రాజెక్టులు రాలేదన్నారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్రం సహకరించడం లేదు. రాజకీయాలు వదిలేసి హైదరాబాద్ అభివృద్ధిపై పని చేద్దామని పిలుపునిచ్చారు సీఎం రేవంత్.

## తొలి భారతీయుడు శుభాన్షుతో ప్రధాని మోదీ ముచ్చట



2లో

## మోదీకి ధర్మ చక్రవర్తి బిరుదు ప్రదానం

న్యూఢిల్లీ: జైన సన్యాసి ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహరాజ్ శతాబ్ది ఉత్సవాలు సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి 'ధర్మ చక్రవర్తి' బిరుదును శనివారంనాడు ప్రదానం చేశారు. ఆచార్య శ్రీ 108 విద్యానంద్ జీ మహారాజ్‌కు ఏడాది పొడవునా నిర్వహించే జాతీయ నివాళికి నాంది పలుకుతూ ఈ శతాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. జైన నేత ఆధ్యాత్మిక, పండిత వారసత్వాన్ని స్మరించుకునేందుకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, ఢిల్లీలోని భగవాన్ మహావీర్ అహింసా భారత్ ట్రస్టు సహకారంతో ఈ శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

# ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదు: కేటీఆర్

అంశాలుగా మారిపోతాయని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు ఎన్నటికీ ఆస్కారం ఉండకూడదని సూచించారు. శాంతియుతంగా ఉండాలని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. అబద్ధాలకు, అసందర్భ ప్రేలాపనలకు, మీడియా ముసుగులో చేసే నీచపు రాజకీయాలకు కూడా అస్సలు తావుండకూడదని సూచించారు. ఈనాటి దిగజారుడు రాజకీయాల్లో అన్ని మెయిన్ స్ట్రీమ్‌కి తీసుకువచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన మిత్రులదే ఈ పాపమని విమర్శించారు. బీఆర్ఎస్ సోదర, సోదరీమణులందరూ ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి, ఆయన అనుచరగణం చేస్తున్న బురదల్లే కుట్రపూరిత కార్యక్రమంపై చట్టబద్ధమైన ప్రక్రియను నమ్మి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు మాజీ మంత్రి కేటీఆర్.పార్టీపైన శ్రేణులకు ఉన్న ప్రేమను, నిబద్ధతను తాను పూర్తిగా అర్థం చేసుకోగలనని మాజీ మంత్రి కేటీఆర్ చెప్పుకొచ్చారు. అదే విధంగా పార్టీపై, నాయకులపై జరుగుతున్న దుష్ప్రచారంపై మీలో ఉన్న ఆవేదనను కూడా తాను అర్థం చేసుకోగలనని అన్నారు. ఈ విషయాల్లో న్యాయస్థానాలను ఆశ్రయిద్దామని సూచించారు. ఈ సిగ్గుమాలిన బురదజల్లే రాజకీయాలకు మనం చట్టబద్ధంగా సమాధానం ఇవ్వాలని చెప్పారు. మనం అందరం ఇప్పుడు కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలపై, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, మోసాలపై ప్రశ్నించడం పైనే దృష్టి సారించాలని మాజీమంత్రి కేటీఆర్ కోరారు.

# గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ధర్మసాగర్ జూన్ 28 నమస్తే హైదరాబాద్** ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను, కరుణపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన , స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి

ధర్మసాగర్ మండలం

సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత ను ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా పరిశీలించారు.





పాఠశాలలోని సదుపాయాలు, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థినీలనుజి

ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆత్మీయంగా పలకరించారు. క్లాసు రూంలోకి వెళ్లి విద్యార్థులకు పాఠం చెప్పడమే కాకుండా వారిని పలు ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించారు.

అనంతరం విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులను పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చూసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చలించిపోయారు చేసారు. వెంటనే అక్కడి నుంచి గురుకుల సెక్రటరీతో ఫోన్లో మాట్లాడి సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫర్నిచర్ లేకపోవడంతో విద్యార్థులు కింద కూర్చుంటున్నారని, హాట్ వాటర్ సౌకర్యం కల్పించాలని జులై నెల పూర్తి కల్లా విద్యార్థులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని గురుకుల సెక్రెటరీని ఎమ్మెల్యే కోరారు. హనుమకొండలోని హంటర్ రోడ్ లో ప్రస్తుతం నిర్వహిస్తున్న ధర్మసాగర్ మండల సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను త్వరలోనే అన్ని సౌకర్యాలు ఉన్న కొత్త భవనానికి తరలించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించే విధంగా విద్యను అందించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు మా దృష్టికి తీసుకురావాలని, సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి ఒక్కరూ పరిసర పరిశుభ్రత పాటించాలన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వసతి గృహాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అక్కడి నుండి నేరుగా కరుణాపురంలోని మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ బాలికల విద్యాలయాన్ని , స్టేషన్ ఘన పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో ఆహారం, తాగునీరు, కిచెన్, క్లాస్ రూమ్స్, టాయిలెట్స్ లను పరిశీలించారు. మెనూ అమలుపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో కొత్తగా చేరిన విద్యార్థులు, హాజరు శాతం, పదోతరగతి ఫలితాల వివరాలు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యాలయం ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. వర్షాకాలంలో విద్యార్థుల పట్ల తీసుకోవాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివేలా ప్రోత్సహించాలన్నారు.

# దొంతన్ పల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అన్నప్రసాద కార్యక్రమం:

## అన్నదాత శంకర్పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ దంపతులు......

**నమస్తే హైదరాబాద్ :** శంకర్ పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ , కుటుంబ సభ్యులు 28/ 6/ 2025/ శనివారం నాడు దంతాలపల్లి మెయిన్ రోడ్డు పక్కన గల వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో అన్న ప్రసాదం కార్యక్రమం తన కుటుంబ సమేతంగా చేశారు ఈ కార్యక్రమం గత మూడు వారాల నుంచి చేస్తున్నానని ఇంకా నాలుగు నాలుగు వారాలు చేస్తానని ఇట్టి కార్యక్రమం భగవంతుని సన్నిధిలో అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టడం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని ఆయన పేర్కొన్నారు ఆ భగవంతుని ఆశీర్వాదం ఉంటే మరి ఎన్నోసేవా కార్యక్రమాలు చేస్తానని ఆయన తెలిపారు , ఈ కార్యక్రమంలో , చేవెళ్ల నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిపాల్ , గోపులారం తాజా మాజీ సర్పంచ్ పొడుపు శ్రీనివాస్ , మాజీ ఉప సర్పంచ్ అయిలయ్య , బి జె పి మండల అధ్యక్షు లు లీలావతి భయానంద్ , శంకర్పల్లి మండలం కురుమ సంఘం ఉపాధ్యక్షుడు మోత్కుపల్లి అశోక్ , మోకిలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గౌండ్ర సత్యం , గ్రామ ప్రజలు భక్తులు అనేకమంది పాల్గొన్నారు,





# ఇరిగేషన్ శాఖని

## భ్రష్టు పట్టించిన కేసీఆర్ పాలన

మంజూరు చేస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. పదేళ్ల పాటు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రాజెక్ట్‌లను పట్టించుకోకపోవడంతోనే దెబ్బతింటున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో పూడికతీత పనులు కూడా చేపట్టలేదని ధ్వజమెత్తారు. జూరాల ప్రాజెక్ట్ పూడికతీత పనులు వెంటనే చేపడతామని స్పష్టం చేశారు. రూ.300 కోట్లతో రెండవ గ్యాంటి క్రెన్ మంజూరు చేస్తున్నామని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.

# తొలి భారతీయుడు శుభాన్షుతో ప్రధాని మోదీ ముచ్చట

న్యూఢిల్లీ: భారత వైమానిక దళం అధికారి, అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం లోకి ప్రవేశించిన తొలి భారతీయుడు శుభాన్షు శుక్లాతో ప్రధాని మోదీ సంభాషించారు. గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం నుండి తన అనుభవాలను ప్రధాని మోదీతో పంచుకున్నారు. ఇది ఒక అద్భుతమైన సంభాషణ అని ప్రధాని మోదీ తన సోషల్ మీడియా హ్యాండిల్ ట్విట్టర్ ద్వారా తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరిద్దరూ మాట్లాడుకున్న వీడియో ను ప్రధాని షేర్ చేశారు. ఈ సందర్భంగా శుభాన్షు శుక్లా తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. తన తోటి దేశస్థులకు హిందీలో సందేశం అందిస్తూ శుభాన్షు శుక్లా.. తన పట్ల ఎంతో ప్రేమాభిమానాలు కురిపిస్తూ.. తనను అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి సురక్షితంగా తీసుకువచ్చింది భారతీయ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలేనని ఈ సందర్భంగా ప్రధాని మోదీతో శుభాన్షు అన్నారు.

# దరఖాస్తుల ఆహ్వానం

**నాగారం, నమస్తే హైదరాబాద్: (జూన్ 28)** మండల పరిధిలోని పసునూర్ మోడల్‌స్కూల్‌లో పీజీటీ ఇంగ్లీష్ సబ్జెక్ట్‌ను అవర్లీబేసిక్ పద్ధతిలో బోధించడానికి అర్హులైన అభ్యర్థులను నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బి.చంద్రబాబు తెలిపారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో పీటీజీ ఇంగ్లీష్ 2 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సంబంధిత సబ్జెక్‌లో అభ్యర్థులకు పీజీతో పాటు బీఈడీ పూర్తి చేసి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లు, జీరాక్స్ పత్రాలతో ఈనెల 30న పాఠశాలలో నిర్వహించే డెమోకు హాజరు కావాలని సూచించారు.

# డిజిల్ కాలనీలో మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు జయంతి వేడుకలు




**కాజీపేట్ జూన్ 28 నమస్తే హైదరాబాద్** జి డబ్ల్యూ ఎం సి 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ అజ్గర్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి కార్యక్రమం డిజిల్ కాలనీ కాకతీయ ఆర్చి వద్ద నిర్వహించడం జరిగింది . ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 63వ డివిజన్ కార్పొరేటర్ విజయ్ శ్రీ సయ్యద్ రజాలి పాల్గొన్నారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ దివంగత నేత మాజీ ప్రధాని మంత్రి పివి నరసింహారావు ఫైనాన్షియల్ అఫైర్స్ తో ఈరోజు భారతదేశ ముందుకు నడుస్తుంది అంటే ఆయన చేసిన పనులు దేశం కోసం ఆయన పడిన తపనను గుర్తు చేసుకుంటూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్ప శ్రీకాంత్ తమ్ముడి మధు మైనార్టీ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ బిలాల్ ( బబ్లు ) దువ్వ రాజులు 47 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ సాయి మల్లేష్ ధర్మేంద్ర ఎండి మదర్ నాగ మహేష్ 63వ డివిజన్ ప్రెసిడెంట్ పోగుల సంతోష్ భరత్ షబ్బీర్ పోగుల రాకేష్ సయ్యద్ ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు

# ప్రకాశం జిల్లా కంభం ఎక్సైజ్ మరియు ఒంగోలు ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ కలిసి

**నమస్తే హైదరాబాద్ :** బెస్తవారిపేట మండలం అక్కపల్లి గ్రామంలో అక్రమంగా కలిగి ఉన్న 25 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకొని చిన్నపురెడ్డి గోవిందా రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకోవడం జరిగింది అతనికి గంజాయి అమ్మిన మామిళ్ల శ్రీనివాసులు అనే వ్యక్తి పై కూడా కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ కొండారెడ్డి మాట్లాడుతూ ఎవరైనా గంజాయి అమ్మిన ,అక్రమంగా కలిగి ఉన్న, రవాణా చేసిన ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ వారికి వెంటనే సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి....

# జానపద వృత్తి కళాకారుల

## సమస్యల పరిష్కారం కై చలో కలెక్టరేట్....

### పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు



**నమస్తే హైదరాబాద్ :** కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసం అని పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు అన్నారు. శనివారం రోజునా ఆత్మకూరు మండలంలోని పల్లెర్ల గ్రామంలో ప్రజానాట్యమండలి మొదటి మండల మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముత్యాలు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు కళాకారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కళాకారులను ఆదుకుంటామని హామీ ఇచ్చి నెలకు 5వేల,రూపాయలు పింఛను ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ లేనియెడల జులై ఆఖరి మాసంలో ఈ జిల్లాలో ఉన్నటువంటి జానపద వృత్తి కళాకారు కళాకారులైనటువంటి చందు, యక్షగానం, కోలాటం, బాగోతం, భజన కళాకారులకు, ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని లేనియెడల జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు కాలుకు గజ్జ కట్టి చేత డప్పు పట్టి భుజాన గొంగడి వేసి పాలకుల విధానాలను ఆటపాటల ద్వారా కళాకారులను సమీకరించి ప్రభుత్వ విధానాలను ఎండగడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి వృత్తి సంఘాల జిల్లా కన్వీనర్ వేముల బిక్షం, రైతు సంఘం మండల అధ్యక్షులు రామిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాయినియాది రెడ్డి గుణ బోయిన స్వామి గొర్ల కాపరి జిల్లా కమిటీ సభ్యులుసిఐటియూ నాయకులు కొమ్ము ఎల్లయ్య పాల్గొన్నారు. అనంతరం నూతన ప్రజానాట్యమండలి ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులుగా సంఘపాక స్వామి ఎల్లంకి స్వామి సహాయ కార్యదర్శిగా జమ్ముల శ్రీనివాసరెడ్డి ఉపాధ్యక్షులుగా కూరేళ్ల నాగయ్య కమిటీ సభ్యులుగా బొల్లెపల్లి నవీన్ సంఘపాక అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు .

# మరో మహమ్మారి మరింత డేంజర్.!

ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద విలయాన్ని సృష్టించింది కరోనా వైరస్. మనుషుల జీవితాల్ని, ఆర్థికవ్యవస్థల్ని ఛిన్నాభిన్నం చేసిందా మహమ్మారి. ఆ షాక్‌నుంచి ప్రపంచం ఇంకా తేరుకోకముందే.. చావుకబురు చల్లగా చెప్పింది చైనా. గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను గుర్తించారు ఆ దేశ శాస్త్రవేత్తలు. వీటిలో కొన్ని ప్రాణాంతక వైరస్‌లకు దగ్గరగా ఉండటం అందరికీ ఆందోళన కలిగిస్తోంది. చైనాలోని గబ్బిలాల్లో 22 కొత్త వైరస్‌లను శాస్త్రవేత్తలు గుర్తించారు. గబ్బిలాలైనా జనవాసాల్లో ఉండే జీవులే కావటంతో వాటి ద్వారా పశువులు, మనుషులకు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. 2017 నుంచి 2021 మధ్య చైనాలోని యునాన్ ప్రావిన్స్‌లో 142 గబ్బిలాల కిడ్నీ కణజాలంలో 22 వైరస్‌లను గుర్తించారు. జన్యుపరంగా ఈ వైరస్‌లలో రెండు.. ప్రాణాంతకమైన హెంద్రా, నిపా హెనిపా వైరస్‌లకు దగ్గరగా ఉన్నాయి.వైరస్‌లు గుర్తించిన గబ్బిలాలు గ్రామీణ ప్రాంతాల్లోని పండ్ల తోటల దగ్గర నివసిస్తున్నాయి. ఈ గబ్బిలాల మూత్రం ద్వారా హెనిపా వైరస్‌లు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. గబ్బిలాల ద్వారా కలుషితమైన పండ్లను మనుషులు, జంతువులు తింటే.. వ్యాధి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందంటున్నారు. ఇంతకుముందు తెలియని రెండు కొత్త వైరస్‌లకు.. యునాన్ బ్యాట్ హెనిపావైరస్ వన్, టూ అని పేరు పెట్టారు. కొత్తగా గుర్తించిన యునాన్ బ్యాట్ వైరస్‌లు.. ప్రమాదకరమైన హెనిపావైరస్‌ల వైరస్‌లతో 52 నుంచి 57 శాతం జన్యువుని పంచుకుంటాయి. అందుకే కొత్త వైరస్‌లు కలవరపెడుతున్నాయి. గబ్బిలాలు పండ్లు, కూరగాయలను తినడం వల్ల వాటి నుంచి వైరస్ వ్యాప్తి చెందుతుంది. అలాగే గబ్బిలాల మూత్రం నుంచి కూడా ఈ వైరస్ మానవులకు వ్యాప్తి చెందే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. వీటివల్ల ఇంకా తీవ్రమైన వ్యాధులు సోకి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందంటున్నారు. ఈ కొత్త వైరస్‌లు మానవ శరీరంలోకి ప్రవేశించిన తర్వాత ప్రాణాంతక వ్యాధులుగా మారతాయి. నిపా వంటి వైరస్ ఒకసారి శరీరంలోకి ప్రవేశించాక మెదడు పనితీరుకు తీవ్ర నష్టం కలిగించడమే కాదు, శ్వాస ప్రక్రియని కూడా ప్రభావితం చేస్తుంది. ఇది కొన్ని గంటల్లోనే మరణాలకు దారితీసే ప్రమాదం ఉంది. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఒక కొత్త పరాన్నజీవితో పాటు రెండు కొత్త బాక్టీరియా జాతులను కూడా కనిపెట్టారు. గబ్బిలాలలో అధ్యయనం చేయని కణజాలాల్లో.. చాలా మైక్రోబియల్ థ్రెట్స్ పొంచిఉన్నాయని తాజా పరిశోధనతో తేలింది. వీటి ద్వారా జెనోటిక్ ట్రాన్స్‌మిషన్ జరిగే అవకాశం ఉందంటున్నారు శాస్త్రవేత్తలు. కరోనా పీడకల తర్వాత మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరమున్నా.. గబ్బిలాల వైరస్‌ల విషయం ప్రపంచానికి మరో ప్రమాద హెచ్చరికగా మారింది. ఈ వైరస్‌లు వేగంగా వ్యాపిస్తే ప్రపంచం మరో మహమ్మారితో తలపడాల్సి వస్తుందని భయపడుతున్నారు.



# జులై 3న జరుగు అమరుల స్థూపావిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయండి

## పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్



**నాగారం నమస్తే హైదరాబాద్: (జూన్ 28)** జులై మూడున జరుగు అమరుల స్థూపావిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ అన్నారు. జులై మూడో తారీఖున తుమ్మలపెన్పహాడ్ గ్రామంలో నరసయ్య,గ్రామ అమరుల స్థూపావిష్కరణ బహిరంగ సభ యొక్క కరపత్రాన్ని మండల పరిధిలోని డి కొత్తపల్లి గ్రామకేంద్రంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ అలుగుబెల్లి నరసయ్య జగమెరిగిన నాయకుడని,తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ప్రారంభమైన ఉద్యమ ప్రస్థానం నక్సల్ బరి వసంత మేఘ గర్జనలో సైతం సమర శంఖం పూరించాడు. ఆయన అందించిన సమర నినాదం అనంతరం ఆవిప్లవ యోధుడు గత మూడు సంవత్సరాల క్రితం జులై3/2023 న అమరుడైనాడు. ఊదర బాంబు ఉద్యమంలో ఊపిరి సల్పకుండా జైత్రయాత్రను కొనసాగించినాడు. తెలంగాణ సాయుధ పోరాటానికి కేంద్రం ఆత్మకూర్ ఎస్ మండలం తుమ్మల పెన్పహాడ్ కేంద్రంగా రాయపాడు కోటపాడులతో పాటు ఈప్రాంత పోరాటంలో అగ్ర భాగాన ఉన్నాడు అని అన్నారు. పటేల్ పట్వారి దొరల పెత్తందారులకు రజాకార్లు నెహ్రూ పటేల్ సైన్యానికి వ్యతిరేకంగా సమర సంఘర్షణలో అగ్ర భాగాన నిలబడ్డాడు అని అన్నారు. పార్టీలో వితవాదానికి వ్యతిరేకంగా దేవులపల్లి వెంకటేశ్వరరావు తరిమెల నాగిరెడ్డి చంద్ర పుల్లారెడ్డి తదితరులు చేసిన రాజకీయ పోరాటంలో జిల్లాలో ప్రముఖ పాత్ర పోషించాడని అన్నారు. కామ్రేడ్ అలుగుబెల్లి వెంకట నరసింహారెడ్డి పిలుపులోని రెడ్డిని తొలగిస్తున్నట్టుగా ప్రకటించాడు నాగిరెడ్డి కుట్ర కేసుగా పిలవబడుతూ హైదరాబాద్ కుట్ర కేసులో 31 వ ముద్దాయి ఎలమరెడ్డి గోపాల్ రెడ్డి 9 కాకి లక్ష్మారెడ్డి32 నెంబర్లు ముద్దాయిలుగా ఇరికించబడ్డారు. ఈ ముగ్గురు ఈ ప్రాంతం వారే తుమ్మల పెన్పహాడ్ గ్రామానికి దశాబ్దాలుగా సర్పంచ్ అనేక సంక్షేమ పథకాల్లో అభివృద్ధి చేశాడు. తన ఉపన్యాసం సాధారణ జనపదాలు సామెతలతో శ్రోతలకు వినసొంపుగా ఉండేది. ఈ పోరాట యోదుని అడుగుజాడల్లో గ్రామ కామ్రేడ్స్ విప్లవోద్యమంలో పనిచేసి అనేకమంది అమరులయ్యారు. ఆ ఊరు ఆనాటి నుండి నేటి వరకు విప్లవ కేంద్రంగా కొనసాగుతున్నది అని అన్నారు. జులై 3న అమరుల స్థూపావిష్కరణ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యానాల సుధాకర్ రెడ్డి, ఎస్ డి ఎల్ సి నాయకులు భయం లింగయ్య, ఏషాబోయిన లింగయ్య, పడిశాల సంజీవ్, భూషబోయిన రమేష్, భయం లింగమల్లు, వేర్పుల అవిలయ్య,భయం మహేష్, పెరమళ్ళ నర్సయ్య, ఇరుగు యేసు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే ను కోరిన సి పి ఐ శ్రేణులు**

**యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**



**నమస్తే హైదరాబాద్ :** అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని, సి పి ఐ శ్రేణులకు ప్రత్యేక కోటా కేటాయించి నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యను యాదాద్రి భువనగిరి జిల్లా సి పి ఐ సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో సి పి ఐ శ్రేణులు కోరారు. శనివారం యాదగిరిగుట్ట నివాసంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అర్హులైన పేదలందరికి అంచెలంచెలుగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మించేందుకు కృషి చేస్తా నని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి పని చేసి అధిక స్థానాలు గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మోటకొండూర్ మండల కార్యదర్శి గాదెగాని మానిక్యం సి పి ఐ కార్యవర్గ సభ్యులు బీరకాయల మల్లేష్, పల్లే వెంకన్న, నల్ల రాములు, నాయకులు బోలగాని అశోక్, మారబోయిన ఇమ్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన కొమ్ము సోమన్న

**నమస్తే హైదరాబాద్ :** తిరుమ లగిరి:సూర్యాపేట జిల్లా తిరుమ లగిరి మండలం గుండెపురి గ్రామా నికి చెందిన అతి నిరుపేద కుటుం బానికి చెందిన కొమ్ము ఈదయ్య ఇటీవల అకాల మరణం చెందడం జరిగింది. అట్టి మరణవార్తతెలుసు కున్న గుండెపురి డాక్టర్ బి.ఆర్అం బేద్కర్ విగ్రహా వ్యవస్థాపకఅధ్యక్షు లు కొమ్ము సోమన్న తుంగతుర్తి శా సనసభ్యులు మందుల సామేలు ఆశీస్సులతో మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి కుటుంబ సభ్యు లకు పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దమేతరిఎల్లయ్య కొమ్ముయాదగిరి,కొమ్ముమల్లయ్య, కొమ్ము ఎల్లయ్య,కొమ్ము శంకర్, కొమ్ము రమేష్,మల్లెపాక యాకన్న, కొమ్ము సైదులు,కొమ్ము నారి, బం డారి మహేష్,కొమ్ము మదారు,బం డారి యాదగిరి,డప్పు ఎల్లయ్య త దితరులు పాల్గొన్నారు.



# మొదటి విడతగొర్రెలు మేకలకు నట్టల నివారణ మందు పంపిణి



**నమస్తే హైదరాబాద్ :** వలేటివారిపాలెం పోకూ రీ మాల్యాద్రి,మండలంలోని చు %శీ%డిలో గొర్రెలు , మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంను పోకూరు ఇన్చార్జి పశువైద్య అధికారి ఎస్ సుధాకర్ పంపిణీ కార్యక్రమం శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జులై 10 వరకు ఉచితంగా సన్న జీవాలకు మందు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. సంవత్సరం లో రెండు విడతలు మందు పంపిణీ ఉంటుందని, ఇది మొదటి విడత అని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని జీవాలకు నట్టల నివారణకు మందు త్రాగించడం వలన జీవాల లో నట్టలు నశించి పునరుత్పత్తి సమస్య లు ఉండవని, జీవాలకు జీర్ణ సమస్య లేకుండా బాగా గ్రాసం తిని బరువు పెరిగి రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుంది అని వివరించారు. ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది, రైతులు , తదితరులుపాల్గొన్నారు.

# ఆర్టీసీ టూర్ ప్యాకేజీకి విశేష స్పందన.

**నమస్తే హైదరాబాద్ : :** దేవాలయాల దర్శనాలకు ఆర్టీసీ ప్రవేశ పెట్టిన టూర్ ప్యాకేజీకి విశేష స్పందన లభించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. దేవాలయాల దర్శనాలకు ఆర్టీసీ ప్రవేశ పెట్టిన ప్యాకేజీలో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి లోని పలు కాలనీల నుండి 3 బస్సు లలో ప్రయాణికులతో కలిసి ఆమే దైవ దర్శనాలకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఈనెల 27 నుండి చెంగిచెర్ల నుంచి ఉప్పల్ మీదుగా ముచ్చింతల్ లోని అనంతపద్మనాభ స్వామి ఆలయం,






కొత్తూరు మీదుగా షాద్ నగర్ లోని రామలింగేశ్వరస్వామి దేవాలయం, అమ్ముపల్లి లోని సీతారామస్వామి ఆలయం, వెండికొండ లోని వెండికొండ సిద్దేశ్వరస్వామి దేవాలయాల సందర్శనానికి ప్రత్యేక ప్యాకేజీలతో బస్సులు నడుపుతున్నట్లు చెప్పారు. 30 నుంచి 40 మంది ప్రయాణికులు ఉంటే.. వారి కాలనీ వద్ద నుంచే బస్సు బయలు దేరుతుందని చెప్పారు. పెద్దలకు రూ.600, పిల్లలకు రూ. 300 ఛార్జీలు ఉంటాయని పేర్కొన్నారు. ఆర్టీసీ సంస్థ అందిస్తున్న దేవాలయాల దర్శనాల టూర్ ప్యాకేజినీ భక్తులు వినియోగించుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు డిపో మేనేజర్ చెంగిచెర్ల సెల్ నెంబర్ 78930 88433 సంప్రదించాలన్నారు.

# శంకర్ పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటేష్ ఆధ్వర్యంలో నూతన గ్రామ కురుమ సంఘం కమిటీ "!



**నమస్తే హైదరాబాద్ :** శంకర్ పల్లి మండల కురుమ సంఘం అధ్యక్షుడు బండమీది వెంకటేష్ , ఆధ్వర్యంలో నూతన కురుమ సంఘం కమిటీ 27/6/2025 శుక్రవారం నాడు పర్వేద గ్రామంలో నూతనంగా కురుమ సంఘం కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది అలాగే సభ్యత్వం కూడా పూర్తి చేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల కురుమ సంఘం ఉపాధ్యక్షులు మోత్కుపల్లి అశోక్. శ్రీశైలం. ధరణి రాజు. ఆంజనేయులు , పాల్గొనడం జరిగింది అదేవిధంగా పరవేద కురుమ సంఘం అధ్యక్షుడిగా. చిరిగిద్ద రాములు ఉపాధ్యక్షులుగా. మొండ్యగు పాండు ప్రధాన కార్యదర్శిగా. మేకల వెంకటేశం గార్లు ఎన్నికయ్యారు,

# శ్రీ భక్తాంజనేయ సేవా స్వామి సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

## నిత్యవసర సరుకులు పంపిణీ...

**నమస్తే హైదరాబాద్ :**
శ్రీ భక్తాంజనేయ సేవా స్వామి సంస్థ ఆధ్వర్యంలో ఆషాడ మాసం శ్రీ వారాహి మాత నవరాత్రుల సందర్భంగానల్లగొండ మున్సిపాలిటీ కేంద్రంలోని మాధవ నగర్ కాలనీకి చెందిన భీమనపల్లి రేణుక తల్లి రాములమ్మ తండ్రి ఇద్దరు ఆడపిల్లలు పూట గడవడమే చాలా కష్టంగా ఉన్నందున వారికి నిత్యవసర సరుకులు బియ్యం పప్పులు రెండువేల రూపాయల సరుకులుపంపిణీ చేయడం జరిగింది నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని కతాల్ గూడెం నికి చెందిన ఇప్ప మరియమ్మ కు ముగ్గురు ఆడపిల్లలు ఉండడానికి స్థలం గాని ఇల్లు గాని భూములు గాని లేవు అలాగే రేషన్ కార్డు కూడా లేదు భర్త లేడు ముగ్గురు ఆడపిల్లలురోడ్ల పైన ప్లాస్టిక్ వస్తువులను ఏరుకొని పిల్లల జీవనం గడుపుతున్నది. వీరు ఖాతాల్ గూడెంలో గుడిసెలో నివసిస్తున్నారు ఆ యొక్క భూమి యజమాని ఎప్పుడు వచ్చి తీయమన్న తీసివేయాలి ఆ యొక్క గుడిసెను వీరికి జీవనం గడపడం చాలా కష్టంగా ఉన్నది వెంటనే కలెక్టర్ గారు మరియు ప్రభుత్వం స్పందించి వీరికి రేషన్ కార్డు మరియు స్థలంతో పాటు ఇల్లు కూడా నిర్మించి ఇవ్వాలని వీరికి నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన వారు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ అధ్యక్షుడు తెలంగాణ యువజన సంఘాల సమైక్య రాష్ట్ర కార్యదర్శి సిరి ప్రగడ శ్రీనివాస శర్మ గారు శ్రీ భక్తాంజనేయ స్వామి సేవ సంస్థ ముఖ్య సలహాదారులు తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు





రుద్రాక్ష నరసింహ గారు రాకేష్ తదితరులు పాల్గొని నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది

# శంకర్ పల్లి పట్టణంలో వందరోజుల ప్రణాళిక "!

**నమస్తే హైదరాబాద్ :** శంకర్పల్లి పట్టణ పరిధిలోని చేవెళ్ల రోడ్ యందు హనుమాన్ నగర్ కాలనీ బోర్డు ఎదురుగా మరియు సంగారెడ్డి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న బి.ఎస్. ఎన్ ఎల్. టవర్ వద్ద 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చెత్త ను తొలగించి ముగ్గులు వేయించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు తెలియజేయునది ఏమనగా చెత్తను రోడ్లపై గాని పరిసరాలలో గాని వేయరాదని పురపాలక సంఘం యొక్క చెత్త వాహనంలో మాత్రమే వేయాలని మన పరిసరాలను మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని డెంగ్యూ మలేరియా వంటి వ్యాధుల బారిన పడకుండా సురక్షితంగా ఉండాలని సూచించడం జరిగింది.





# వివాహ వ్యవస్థ విధ్వంసం వైపు బంధం బందిపోటు



**నమస్తే హైదరాబాద్ :** భారతదేశ వివాహ వ్యవస్థలో భారత దేశ స్త్రీలు తమ భర్తలు అడుగుజాడల్లో నడిచిన చరిత్రభారతదేశంలో ఉంది ."సీత "అనసూయ" సతీ సక్కుబాయి "సావిత్రి "ద్రౌపతి సుకన్య "మండోదరి "గౌతమి" ద్రౌపది మహా ప్రతివతలున్న భారతదేశంలో ప్రస్తుత వివాహ వ్యవస్థ కి లోదకాలు ఇచ్చే భర్తలను చంపుతున్న భార్యలు కనిపిస్తున్నవిధానం వివాహం చేసుకోకుండా ఉండవచ్చు భర్త చంపేది లేదు ఒకప్పుడు భర్తలు అంటే చాలా గౌరవం ఉండేది. కానీ ప్రస్తుతం పురుగుల కంట ఈనంగా చంపేస్తున్నారు .వివాహ వ్యవస్థ కుటుంబ వ్యవస్థ సృష్టిస్తే కుటుంబ వ్యవస్థ సమాజ వ్యవస్థ సృష్టించింది మైక్ ఎవర్ సమాజ శాస్త్రవేత్త అభిప్రాయం .సమాజ వ్యవస్థలో రెండు లక్షణాలు తప్పనిసరి ఆ రెండు లక్షణాల్లో ఏ లక్షణంలో లేకున్నా కుటుంబ వ్యవస్థతో పాటు సమాజ వ్యవస్థ కూడా నశించిపోతుంది. పురుష సమాజాన్ని ఇలానే నశింప చేసుకుంటే పోతే కొంతకాలం క్రితం ఇంగ్లాండ్ ప్రఖ్యాత విశ్వవిద్యాలయంలో పరిశోధనలో తేలినటువంటి విషయం ఒక కోటి సంవత్సరాల తర్వాత పురుషులు ఈ భూమి మీద ఉండరు అని నిర్ధారణ జరిగింది. ఆ నిర్ధారణ నిజం కాబోతుంది. ప్రస్తుతం ఈశున్య భారతదేశంలో కొన్ని తెగలలో స్త్రీ యజమానురాలు మహిళల అధిపత్యం నడుస్తుంది. కర్ణాటక రాష్ట్రంలో స్త్రీల యొక్క అరాచకాలు భరించలేని పురుష సమాజం పురుష సంఘాలు ఏర్పడ్డాయి .అతి త్వరలో భారత దేశంలో పురుష హక్కుల కోసం ఉద్యమాలు జరగడం తథ్యం. 60 సంవత్సరాల్లో పురుష హక్కుల కోసం ఘనంగా ఉద్యమాలు జరుగుతాయి . ఈ భర్త లను చంపి తల్లిదండ్రులను చంపి ఆచార సంప్రదాయాలు సమాజంలో తల్లిదండ్రులే ప్రధాన ముద్దాయిలు. తమ పిల్లలని సక్రమంగా పెంచని తల్లిదండ్రులు మొదటి ముద్దాయిలు. ఇంటికాడ సక్రమంగా పెరగని పౌరులు సమాజంలో కూడా అదే విధంగా తయారు కావడం జరుగుతుంది. రెండోది సమాజంలో ఉన్న వివిధ పరిస్థితులని వివిధ నేరాల వైపు ప్రోత్సహిస్తుంది .ఇదేమైనా ఇలాంటి సాంస్కృతికి అడ్డకట్ట వేయాల్సిన అవసరం ప్రభుత్వాల కంటే ప్రజలపైనే ఎక్కువ ఆధారపడి ఉంది. కొండ కృష్ణ 9676273325.

# పదవి విరమణ పొందిన కరుణాకర్ గౌడ్ ని సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**నమస్తే హైదరాబాద్ :** ఆత్మకూరు మండలం గవర్నమెంట్ హాస్పిటల్ (పీ హెచ్ సి) లో సిహెచ్ఓ గా పనిచేసి ఈరోజు పదవి విరమణ పొందిన కొండం కరుణాకర్ గౌడ్ ను ఆత్మకు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శాలువాతో సన్మానించారు గత పది సంవత్సరాలుగా ఆత్మకూరు మండలంలో పనిచేసిన మండల ప్రజలకు తన సేవలందించినందుకు గాను వారిని సన్మానించిన నాయకులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షుడు పోతగాని మల్లేష్ ,తాజా మాజీ సర్పంచ్ నాగేష్, బ్యాంక్ చైర్మన్ శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ ఎమ్మెల్యే పల్లా ని పరామర్శించిన విద్యా వేత్తలు



నమస్తే హైదరాబాద్ : ఇటీవలే ప్రమాదవశాత్తు కింద పడి గాయపడిన జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి హాస్పిటల్‌లో చికిత్స పొంది హైదరాబాద్ లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటుండగా శనివారం వారి నివాసానికి వెల్లి వారిని పరామర్శించిన, డిగ్రీ అండ్ పీజీ ప్రవేట్ కళాశాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనారాయణ రెడ్డి మరియు బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడాల జలంధర్ రెడ్డి. త్వరగా కోరుకోవాలని భగవంతుని వేడుకున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నమస్తే హైదరాబాద్ : .యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామం లో శనివారం ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ఆదేశాల మేరకు బయ్యా జ్ఞానేందర్ సహాయం తో వారం రోజుల క్రితం సాయిగూడెం గ్రామనికి చెందిన ఆలేటి స్వరూప మరణించడం జరిగింది. వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం,5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను, బొడ్డు మల్లేష్, గడిపే యాదల్లి, ముద్దేపాక నరేష్, కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి హైదరాబాద్, కొత్తపేట్ లోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ఆలేరు మండలం, మందనపల్లి గ్రామానికి చెందిన బేతి ఆంజనేయులు, ఆయిల వినోద్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## శంకరన్నకు.. ధన్యవాదాలు తెలియజేసిన చిక్కిరి శ్రీకాంత్

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్
### చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి వేగవంతం

నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ని కలిసిన సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... చటాన్ రైల్వే బ్రిడ్జి దగ్గర ఉన్నటువంటి సమస్య గత 30 సంవత్సరాల నుండి వాహనాల రద్దీ ఎక్కువ ఉండడం వలన రాకపోకలకు అంతరాయం కలగడం అలాగే గంటలకొద్దీ రైల్వే గేట్ దగ్గర వాహనదారులు వేచి చూడడం జరుగుతూ వస్తుంది షాద్నగర్ ఎమ్మెల్యే వెంటనే స్పందించి అక్కడ ఉన్న సమస్య పై ఉన్నత అధికారులకు.. తెలియపరచి వెంటనే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి ఏర్పాటుకి రంగం సిద్ధం చేసినటువంటి వీర్లపల్లి శంకర్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ అలాగే వాహనదారులకు కూడా ఈ యొక్క బ్రిడ్జి ధార ట్రాఫిక్ సమస్యలు తీరిపోతాయని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు



## ఆయిల్ ఫామ్ పంటల వల్ల అధిక లాభాలు ...

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య



నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం చేవెళ్ల మునిసిపాలిటీ పరిధిలోని దేవుని ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఫామ్ ఆయిల్ మెగా ప్లాంటేషన్ తోటను ప్రారంభించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి "తుమ్మల నాగేశ్వర రావు" , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మరియు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్యముందుగా ఎమ్మెల్యే మంత్రి శాలువా వేసి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ ద్వారా నేడు రైతులకు అనేక రకాల లాభాలు చేకూరుతున్నాయని, రైతులు వైవిధ్యమైనటువంటి ఆయిల్ ఫామ్ పంటను ఎక్కువ సంఖ్యలో వేయాలని కోరారు. అనంతరం ఆయిల్ ఫామ్ మొక్కలను నాటీ, రైతులకు యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రైతులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలపై ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గంలోని బడంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్‌లో ఉన్న మల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలను మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఆమె, సమస్యలు, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలుపై పూర్తి సమాచారం తీసుకున్నారు. విద్యార్థులు త్రాగునీటి లభ్యత లేకపోవడం వంటి సమస్యలను వ్యక్తపరచగా, వెంటనే స్పందించిన ఆమె మౌలిక సదుపాయాల లేని పరిస్థితి ఆవేదనకు గురిచేస్తోంది అన్నారు.

పక్కనే ఉన్న అంగన్వాడీ పిల్లలతో కాసేపు సరదాగా వారితో ముచ్చటించారు. పిల్లల ప్రకారంగా ఇస్తున్నటువంటి పుడ్డు మరియు ఇతర వివరాలు అడిగి మరీ తెలుసుకున్నారు కావలసిన సదుపాయాల గురించి తక్షణమే వారికి ఏర్పాటు చేయాలని చెప్పి స్థానిక నాయకులకి అప్పజెప్పి త్వరితగతులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, "విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి సర్కార్ బాధ్యత గలదిగా వ్యవహరించాలి. పాఠశాలలకు తక్షణమే తాగునీరు, మరుగుదొడ్లు, భద్రత, విద్యా సామగ్రి వంటి మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని తీవ్రంగా హెచ్చరిస్తున్నాను" అని అన్నారు.



ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కృష్ణయ్య, మల్లాపూర్ పాఠశాల హెడ్‌మాస్టర్, మాజీ కార్పొరేటర్ జనగే భారతమ్మ-కొమురయ్య యాదవ్, మాజీ కౌన్సిలర్ దండు గణేష్ ముదిరాజ్, పోరెడ్డి వెంకటరెడ్డి, సిల్వేరి సాంబశివ, శ్రీనివాస్ యాదవ్, కుక్కల పురుషోత్తం, కాల్వ గణేష్ ముదిరాజ్, బొర్రా మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎస్.కె. ఖలీల్ పాషా, సంధ నాగేష్, సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతన్నను ప్రధానిగా చేసిన చరిత్ర కాంగ్రెస్‌కే చెల్లింది!

### ఆర్థిక సంస్కరణల పితామహునికి ఘన నివాళి
### పీవీ సేవలు చిరస్మరణీయం - యువత ఆదర్శంగా తీసుకోవాలి: దేప భాస్కర్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : భారత మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కరణల పితామహుడు పాములపర్తి వేంకట నరసింహారావు జయంతిని పురస్కరించుకొని ఆర్కేపురం డివిజన్‌లో అల్కాపురి చౌరస్తాలో పీవీ నరసింహారావు వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేప భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ:-పీవీ నరసింహారావు ఓ సాధారణ రైతు కుటుంబం నుంచి దేశ ప్రధాని పదవి వరకు ఎదిగిన మహానేత. 1991లో దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్న సమయంలో విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలు చేపట్టి దేశ ఆర్థిక వ్యూహాన్ని మలిచారు. ఉమ్మడి మార్కెట్ విధానం,విదేశీ పెట్టుబడులకు దారి తీసిన విధానాలు,విదేశాంగ వ్యవహారాల్లో తెచ్చిన స్పష్టత దేశ అభివృద్ధికి పునాది వేశాయి. తెలంగాణ మట్టికి పుట్టిన పీవీ గారు దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమైనవి. ఆయన లాంటి గొప్ప నాయకుడిని స్మరించుకోవడం ప్రతీ భారతీయుని బాధ్యత. అని అన్నారు. ఈ కార్యక్రమంలో చిలుక ఉపేందర్ రెడ్డి,పున్న గణేష్ నేత,బండి మధుసూదన్ రావు,సురేష్,తలాటి రమేష్,రాజు నాయక్,ధనరాజ్ గౌడ్,యాదవ రెడ్డి,ముప్పిడి లింగస్వామి గౌడ్,పగడాల ఎల్లన్న,రామకృష్ణ గౌడ్,పగడాల శ్రీశైలం,ప్రేమ్ నాయక్,నబి,పెద్ద వూర సైదులు,మహమ్మద్,సలీం, సంతోష్,జగన్నాథం,శ్రీనివాస్,సైదారావు,గంటి నరేష్,రఫీ,మహిళా నాయకురాళు లక్ష్మి, రేణుక, మాధవి,మమత,లావణ్య తదితరులు పాల్గొన్నారు. సరూర్నగర్, ఆర్కేపురం, హరిపురి, అల్కాపురి కాలనీల వాసులు, పెద్దలు పాల్గొని పీవీ కి ఘనంగా నివాళులు అర్పించారు.

# పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నమస్తే హైదరాబాద్ : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండల కేంద్రంలో..
తెలుగుజాతి గర్వకారణమైన స్వర్గీయ మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గంలోని ఆర్కేపురం డివిజన్, అల్మాపురిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ రాజకీయాల్లో ఆయన చూపిన దూరదృష్టి, సాహసోపేతమైన ఆర్థిక సంస్కరణలను స్మరించుకున్నారు. తెలుగు ప్రజలందరికీ గర్వకారణమైన నేత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కేపురం డివిజన్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలపై వైద్య అధికారిని హుకుం.

నమస్తే హైదరాబాద్ : చీరాల: ఈపురుపాలెం ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రజా ఆరోగ్యం కోసం నిరంతరం పాటు పడే ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య సిబ్బంది తమ జీతాలలో నుంచి ప్రతి సంవత్సరం సబ్ సెంటర్ అవసరాల కోసం ఖర్చు పెట్టిన మొత్తాన్ని ప్రభుత్వం గత ఏప్రిల్ నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క బ్యాంకు ఖాతాకు చెల్లించినప్పటికి ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన డాక్టర్ గా వ్యవహరిస్తున్న ఓ అధికారిని మరియు ఓ యుడిసి చెల్లించలేదని పలువురు ఏఎన్ఎం ఆవేదన వ్యక్తం చేస్తున్నారని పలువురు రాజకీయ, ప్రజా సంఘాల నాయకులు అంటున్నారు..

ఈపూరుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న ఏఎన్ఎంలు తీవ్ర వేధింపులకు గురవుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అన్ టైడ్ ఫండ్స్, కిట్ అలవెన్సుల వంటి హక్కుపూర్వకంగా లభించాల్సిన ప్రభుత్వ నిధులను డాక్టర్ మరియు యుడిసి అందకుండా చేయడమే కాకుండా, ఆ నిధులను విడుదల చేయాలంటే ఆ ఇద్దరు అధికారుల చేతులు తడపాల్సిందే అనే ఆరోపణలు వినిపిస్తున్నాయి...

కొద్ది రోజులలో ప్రభుత్వ నిబంధనల మేరకు బదిలీలపై వెళ్తున్న ఏఎన్ఎంలు ఎప్పుడు చెల్లిస్తారని అడిగితే అంత అర్జెంట్ ఎంటి ఇక్కడ నేనే డాక్టర్, నేనే డిఎం అండ్ హెచ్ఓ నేను ఇచ్చినప్పుడు తీసుకోవాలని హుకుం జారీ చేసినట్లు వినికిడి..

"ఏఎన్ఎం లా కిట్ అలవెన్స్ కూడా నేటికీ ఏఎన్ఎం లకు అందలేదని కిట్ అలవెన్స్ కూడా ఏఎన్ఎం లకు ఇవ్వకుండా ఆలస్యం చేస్తున్నారని అని ఓ ఏఎన్ఎం పేరు చెప్పకుండానే ఆవేదన వ్యక్తం చేశారు.

ఇదిలా ఉండగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వేరుగా ప్రభుత్వం విడుదల చేసే పి హెచ్ సి అన్ టైడ్ ఫండ్స్ నిధులు గోలుమాలు చేస్తున్నారని, ఆ నిధులు నేరుగా ఉపయోగించాల్సినదీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శానిటేషన్, వైద్య సేవల నాణ్యత, హైజీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంలో ఉపయోగపడే వస్తువుల కొనుగోలు కోసం మరియు గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కార్యకలాపాల అభివృద్ధి కోసం వినియోగించాల్సింది పోయి, నిబంధనలకు విరుద్ధంగా ఆ




ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అన్ టైడ్ ఫండ్స్ ను అక్రమంగా తప్పుడు బిల్లులతో ఆ నిధులను కూడా స్వాహా చేస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి అని పలువురు ప్రజా సంఘాల వారు వాపోతున్నారు..

కిట్ అలవెన్సుల పేరుతో కూడా వివక్ష:

ప్రతి ఏఎన్ఎం కు కిట్ అలవెన్స్ అందించాల్సి ఉంది. ఇందులో గర్భిణీ స్త్రీలు, శిశువుల వైద్యానికి అవసరమైన సామాగ్రి ఖర్చులు ఉంటాయి. కానీ ఈపురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ఆ కిట్ ఎలవన్స్ కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తు, ఆరోగ్యశాఖలోని ఉద్యోగుల హక్కులను హరిస్తున్నారని ఆరోగ్య శాఖ ఉద్యోగులు వాపోతున్నారు.

"ప్రాథమిక హెల్త్ సెంటర్లే అలా ఉంటే గ్రామస్థులకు ఆరోగ్య హక్కులే ఉండవా? ప్రజా ధనాన్ని డాక్టర్లు దోచుకుంటూ అని జిల్లా ఆరోగ్య శాఖ అధికారులు, కలెక్టర్ తక్షణమే విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# మూసారాంబాగ్ బ్రిడ్జి - కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష ఉదాహరణ



నమస్తే హైదరాబాద్ : అంబర్‌పేట్ నియోజకవర్గంలోని మూసారాంబాగ్ వద్ద నిర్మాణంలో ఉన్న 100 మీటర్ల బ్రిడ్జి రెండు సంవత్సరాలుగా పూర్తికాని పరిస్థితిలో ఉంది.

ఈ చిన్న బ్రిడ్జి పూర్తవకపోవడంతో ప్రజలు రోజు 4 కిలోమీటర్లు అదనంగా ప్రయాణించాల్సి వస్తోంది. మార్గాలు లేకపోవడం వల్ల చాలామంది రాంగ్ రూట్ లో ప్రయాణిస్తున్నారు. దీంతో పోలీసుల జరిమానాలు విధించబడుతున్నాయి. ఇది అభివృద్ధి కాదు %-% ఇది ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యానికి నిదర్శనం. ఈ నేపథ్యంలో ప్రజల తరఫున అంబర్‌పేట్ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కి వినమ్ర విజ్ఞప్తి: ప్రజల నిత్య అవసరాలను దృష్టిలో ఉంచుకొని, సంబంధిత అధికారులతో చర్చించి, కనీసం ద్విచక్ర వాహనాలు వెళ్లగలిగేలా తాత్కాలిక మార్గం ఏర్పాటు చేయాలని కోరుతున్నాము. ఇది అభివృద్ధి కావాలి అంటే చర్యలు తక్షణమే కావాలి. ప్రజలు ఎదురు చూస్తున్నారు.

# చిల్డ్రన్స్ పార్క్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిన దురదృష్టకర పరిణామం





నమస్తే హైదరాబాద్ : వేటపాలెం: వేటపాలెం మండలంలోని రామన్నపేట పంచాయితీ పరిధిలో

పిల్లల కోసం విశ్రాంతి మరియు ఆటల నిమిత్తం నిర్మించిన స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతోంది. రాత్రి వేళల్లో, ఈ పార్క్‌లో అనుచితంగా ప్రవర్తించే గుంపులు గుమికూడుతుండటంతో, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్థానికుల కథనం ప్రకారం, ఈ పార్క్ సమీపంలో యువకులు మద్యం సేవించడం, బాహ్య వ్యక్తులు అనుమానాస్పదంగా తిరగడం, అలాగే మాదకద్రవ్యాల వినియోగం వంటి సంఘటనలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీనివల్ల పిల్లలు పార్క్‌లో ఆడటానికి వెళ్ళడాన్ని తల్లిదండ్రులు నివారిస్తున్నారు. పార్క్ శుభ్రత సరిగ్గా లేని కారణంగా చెట్లు ఎక్కువగా పెరిగిపోవడం మూలంగా ఆ చెట్ల మధ్య నుండి వాకర్లకు అడ్డుగా విషపూరితమైన పాములు కూడా తిరుగుతున్నాయని వాకర్స్ వాపోతున్నారు

"పార్క్ వాతావరణం పూర్తిగా మారిపోయింది. పిల్లల ఆటల కోసం ఇది కాదు," అని పార్కు వచ్చే వాకర్స్ మరియు స్థానికులు తెలిపారు.

ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సంబంధిత పంచాయతీ మరియు పోలీస్ శాఖలు వెంటనే జోక్యం చేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. రాత్రి సమయంలో పోలీసు గస్తీ పెంచడం వంటి చర్యలు తీసుకోవాలని కూడా వారు కోరుతున్నారు.

మీ సూచనల మేరకు దీన్ని ఇంకా పొడిగించవచ్చు (ఉదా: స్థానిక అధికారుల స్పందన, గణాంకాలు, ముందుగానీ తీసుకున్న చర్యల వివరాలు). మీరు ప్రత్యేకంగా ఏ నగరం/ప్రాంతం గురించి రాస్తున్నారో చెబితే, దాన్ని కూడా చేర్చవచ్చు. కావాలంటే తెలుగు వార్తాపత్రికల శైలి ప్రకారం కూడా మార్చి ఇస్తాను.

# కార్ల స్టాండ్ ప్రారంభించిన మంత్రి డివిభి స్వామి

నమస్తే హైదరాబాద్ : సింగరాయకొండలో కార్ స్టాండ్ నుమంత్రి డా.డోలా బాల వీరాంజనేయస్వామి శుక్రవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలోఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# సముద్రం ముఖద్వారం పునరుద్ధరణను పరిశీలించిన కలెక్టర్.

నమస్తే హైదరాబాద్ :

రూ. 2 కోట్లతో జట్టి నిర్మాణం, ఆరు మాసాలలో పూర్తి

భూ వివాదం పరిష్కరిస్తామన్న కలెక్టర్

బాపట్ల:లి సముద్ర ముఖద్వారం ( సీమౌత్ ) తీర ప్రాంతంలో మత్స్యకారుల అవసరాలకు అనుగుణంగా

–జెట్టి నిర్మాణం కొరకు రాష్ట్ర ప్రభుత్వం రెండు కోట్లు నిధులు మంజూరు చేసినట్లు కలెక్టర్ జె. వెంకట మురళి ప్రకటించారు. రానున్న ఆరు నెలల లోపు జట్టి నిర్మాణం అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని, ద్వారా మత్సకారులకు పడవలు నిలుపుటకు సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. శుక్రవారం ఉదయం బాపట్ల మండలం అడవి పంచాయతీలోని ఈపురుపాలెం స్ట్రైట్ కట్ కాలువ సముద్ర ముఖద్వారం పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. బుర్ల వెంకట్రావు స్ట్రైట్ కట్ కాలువ పూడ్చివేతకు వినియోగించిన కొండ రాళ్ళ వెలికితీత మూడవరోజు పనులను పరిశీలన అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. వివాదానికి కారణమైన







భూమిపై కమిటీ ఏర్పాటు చేయడమైనదని, కమిటీలో మత్స్యకార గ్రామ పెద్దలు ఆరు మంది సభ్యులుగా ఉన్నారని, పలుమార్లు సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన అనంతరం నివేదిక అందిన తదుపరి చట్టప

## ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో మార్కాపురం సర్కిల్ సబ్ ఇన్స్పెక్టర్ పి.సుబ్బారావు భేటీ

నమస్తే హైదరాబాద్ :
స్కూల్ వాన్ లో ఉన్న భద్రత లోపాలను ఎప్పటికప్పుడు సరి చెయ్యాలని సూచనా
స్కూల్ వాన్ లో ఫస్ట్ ఎయిడ్ కిట్, స్కూల్ లో అగ్ని నియంత్రణ యంత్రాలు తప్పని సరి
నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు
విద్యార్థినులకు గుడ్ %ఽ% బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించాలి
ఈవిటీజింగ్, ర్యాగ్గింగ్ ను సహించబోమని హెచ్చరిక
ప్రధానోపాధ్యాయులు బాధ్యతతో మెలగాలని సూచించిన సిఐ సుబ్బారావు...

## తాసిల్దార్ ప్రవీణ్ కుమార్ ను సన్మానించిన గంగారావు



నమస్తే హైదరాబాద్ : బెల్లంకొండ మండల నూతన తాసిల్దారుగా నియమితులైన టీ ప్రవీణ్ కుమార్ ను స్వాగతం పలికి శాలువాలతో గౌరవంగా సత్కరించారు బెల్లంకొండ బీసీ సెల్ తెదేపా అధ్యక్షులు గుంజ గంగారావు ఈ సందర్భంగా గంగారావు మాట్లాడుతూ పారదర్శకంగా మండలానికి రెవెన్యూ సేవలు అందించాలని తాసిల్దార్ ని కోరారు కూటమి ప్రభుత్వం పరిపాలనపై గంగారావు విశ్వాసం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఓర్చు రాంబాబు, తమ్మిశెట్టి వెంకటగిరి, మణికంఠ, నితీష్ , ఏసు పదం తదితరులు పాల్గొన్నారు

## గీత కార్మిక సంఘం నాయకుని మృతి .



నమస్తే హైదరాబాద్ : సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన గీత కార్మిక సంఘం నాయకులు కుక్కడపు పున్నయ్య(76) గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై శుక్రవారం సాయంత్రం మృతి చెందారు. పున్నయ్య మృతి పట్ల గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నడిగూడెం మండలం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూత్కూరు వెంకటరెడ్డి పున్నయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కీర్తిశేషులు కుక్కడపు పున్నయ్య ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబానికి ఎల్లవేళలా మా యొక్క సహాయ సహకారాలు అందిస్తామని మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రానబోతు రామిరెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ హోదాలలో ఉన్న రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, బంధు మిత్రులు, తదితరులు పాల్గొని సంతాపం తెలిపి, ఘన నివాళులర్పించారు.

## ఏరోస్పేస్ డిఫెన్స్ పరిశ్రమల హబ్‌గా ఏపీ

ఏరోస్పేస్-డిఫెన్స్ రంగంలో విస్తృత అవకాశాలను అందిపుచ్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. రాష్ట్రా న్ని గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ అండ్ డిఫెన్స్ రిసెర్చ్ హబ్‌గా మార్చాలన్న నిర్ణయంతో ఈ రంగంలో విదేశీ పెట్టుబడులకు ఆహ్వానం పలుకుతూ ఏరోస్పేస్-డిఫెన్స్ పాలసీ 2025-30ని శుక్రవారం విడుదల చేసింది. రూ. లక్ష కో ట్లు పెట్టుబడుల సేకరణ.. లక్ష మందికి ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పెట్టుకున్నట్లు స్పష్టం చేసింది. ఈ రంగంలో పెట్టే పెట్టుబడులపై 25 నుంచి 45 శాతం వరకూ రాయితీ ఇవ్వాలని, సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల జీతాల్లో నూ 10 శాతం భరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. వివిధ విభాగాల్లో ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు రాష్ట్రాన్ని ఆరు క్లస్టర్లుగా విభజించింది. ఈ మేరకు రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మంత్రి నారా లోకేష్ నీ కలిసిన ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు

నమస్తే హైదరాబాద్ : విద్యమంత్రి నారా లోకేష్ నీ శు క్రవారంమర్యాదపూర్వక ంగా ఎమ్మెల్యేఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఈ ఏడాదిలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకుఆయన అందించిన సహకారానికి ధన్యవాదాలనుతెలియచేశారు
భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.
మంత్రి నారా లోకేష్ ని కలిసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కందుకూరు క్రైమ్ కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ను శుక్రవారంమర్యాదపూర్వక ంగా ఇంటూరి నాగేశ్వరరావు కలిశారు. భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలను అందించాలని కోరారు. నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు.



ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.

# తల్లి పాత్ర పై మండల స్థాయి పోటీలు





నమస్తే హైదరాబాద్ : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లికి వందనం అనే కార్యక్రమం లో విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దటంపై తల్లి పాత్ర పై పెదకూరపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో మండల స్థాయి పోటీలు శుక్రవారం నిర్వహించారు వ్యాసరచన, డిబేట్, లఘు నాటికలు, పాటల పోటీలు, డ్రాయింగ్ మొదలగు పోటీలను నిర్వహించారు మండల వ్యాప్తంగా ఈ పోటీలలో ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు కూడా పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి తాడిశెట్టి సత్యనారాయణ దగ్గరుండి పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో పెదకూరపాడు జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రమణ ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు ఈ పోటీలలో విజేత లైన విద్యార్థులకు నియోజకవర్గ స్థాయిలో కూడా మరలా పోటీలు నిర్వహించి ఫైనల్ విజేతలుగా ప్రకటించడం జరుగుతుందని ఎంఈఓ తాడిశెట్టి సత్యనారాయణ తెలిపారు

## విద్యార్థులకు జీవిత విలువలను నేర్పించాలి...

**హెచ్ఎం ఎం .నరసింహమూర్తి బదిలీపై వెళ్లిన 11 మంది ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మాన కార్యక్రమం - సేవలకు అభినందన**

నమస్తే హైదరాబాద్ : కందుకూరు రూరల్ టి.నాగ బ్రహ్మం పాఠశాల ఆవరణలో ఎంతో అట్టహాసంగా బదిలీపై వేరే ప్రాంతాలకు వెళ్లిన 11 మంది ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం శుక్రవారంజరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొని వారి సేవలను గుర్తు చేసుకుని అభినందించారు. గతంలో మన పాఠశాల ప్రగతికి వారు చేసిన కృషి, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గం వేసిన తీరు ఎంతో అభినందనీయం అన్నారు. వారి బోధన కేవలం పాఠ్యపుస్తకాలకు మాత్రమే పరిమితం కాలేదనీ విద్యార్థులందరికీ జీవిత విలువలను నేర్పించారని చెప్పారు. పాఠశాల అభివృద్ధిలో వారి పాత్ర, కృషి వెలకట్టలేనివి అని చెప్పారు. ఈ సందర్భంగా పూలదండలు, శాలువాలు, జ్ఞాపికలు (గిఫ్ట్) బహుకరించి ప్రతి ఒక్క ఉపాధ్యాయుడిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం మొత్తం పాల్గొని, బదిలీ అయిన ఉపాధ్యాయుల సేవలను గొప్పగా కీర్తించారు.
వారు చేసిన సేవలు మన పాఠశాలకు చిరస్మరణీయం అని తెలియజేశారు. భవిష్యత్ ప్రయాణానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ వారు వెళ్లే చోట కూడా ఇదే అంకితభావంతో పనిచేసి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని పాఠశాల




ప్రధానోపాధ్యాయులు ఎం. నరసింహమూర్తి ఈ కార్యక్రమంలోఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎం రమణయ్య స్టాఫ్ సెక్రటరీ చిత్తారు వెంకటేశ్వర్లు, బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణి కార్యక్రమము



నమస్తే హైదరాబాద్ : రూరల్,మండలంలోని మాచవరంలో గొర్రెలు , మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ కార్యక్రమంను పశు వైద్య అధికారి ఎస్ సుధాకర్ పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూజులై 10 వరకు ఉచితంగా సన్న జీవాలకు మందు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. సంవత్సరం లో రెండు విడతలు మందు పంపిణీ ఉంటుందని, ఇది మొదటి విడత అని తెలిపారు. రైతులు ఈ కార్యక్రమం ను సద్వినియోగం చేసుకోవాలని జీవాలకు నట్టల నివారణకు మందు త్రాగించడం వలన జీవాల లో నట్టలు నశించి పునరుత్పత్తి సమస్య లు ఉ ఒడవని, జీవాలకు జీర్ణ సమస్య లేకుండా బాగా గ్రాసం తిని బరువు పెరిగి రైతుకు ఆర్థికంగా లాభం చేకూరుతుంది అని వివరించారు.ఈ కార్యక్రమం లో పశువైద్య సిబ్బంది, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## బుర్ర పేలిపోయే ట్విస్ట్..!

అక్కినేని నాగ చైతన్య రీసెంట్ శోభితను పెళ్లి చేసుకొని కొత్త జీవితాన్ని ప్రారంభించాడు. వీరి వివాహం హైరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఘనంగా జరిగింది. గతకొంతకాలంగా ప్రేమలో ఉన్న ఈ ఇద్దరు పెద్దలను ఒప్పించి ఒక్కటయ్యారు. పెళ్లి తర్వాత ఆలయాలకు వెళ్తూ బిజీగా ఉన్నారు. అయితే నాగ చైతన్య శోభిత కంటే ముందు సమంతను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చైతన్య, సమంత కలిసి ఏ మాయ చేసావే సినిమాలో నటించారు. ఆ సినిమా సమయంలోనే ఈ ఇద్దరూ ప్రేమలో పడ్డారు. ఆతర్వాత కూడా కొన్ని సినిమాల్లో కలిసి నటించారు. అయితే అనుకోని కారణాల వల్ల సమంత, నాగచైతన్య విడిపోయారు. స్టార్ కపుల్ గా మంచి క్రేజ్ తెచ్చుకున్న సామ్, చై విడిపోవడం అభిమానులు జీర్ణించుకోలేకపోయారు.సోషల్ మీడియా వేదికగా విడిపోతున్నట్టు అనౌన్స్ చేసి షాక్ ఇచ్చారు సమంత, చైతన్య. ఇక విడిపోయిన తర్వాత ఎవరి పనుల్లో వారు బిజీగా మారిపోయారు. సమంత మాయోసైటిస్ బారిన పడటంతో సినిమాలకు గ్యాప్ ఇచ్చి విశ్రాంతి తీసుకుంది. ఇప్పుడు తిరిగి సినిమాలతో బిజీగా మారిపోయింది. మరో వైపు నాగ చైతన్య తన సినిమాలతో బిజీగా మారిపోయాడు. ఈ క్రమంలోనే శోభిత దూళిపాళ్ళతో ప్రేమలో పడ్డాడు. శోభిత, నాగ చైతన్య కలిసి ఒక్క సినిమాలో కూడా నటించలేదు.కానీ సమంత, నాగచైతన్య, శోభిత కలిసి ఓ సినిమాలో నటించారని తెలుస్తుంది. ఇప్పుడు ఇదే న్యూస్ ఫిలిం సర్కిల్స్ లో తెగ చక్కర్లు కొడుతుంది. ఆ సినిమా ఎదో తెలుసా.? కల్ట్ క్లాసిక్ గా నిలిచినా మజిలీ. శివ నిర్వాణం దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ బ్లాక్ బస్టర్ గా నిలిచింది. అయితే ఈ సినిమాలో ముందుగా దివ్యాంక కౌశిక్ పాత్రకు శోభితను అనుకున్నాడట దర్శకుడు. శోభితతో రెండు మూడు సీన్స్ కూడా షూట్ చేశారట.. ఆతర్వాత కొన్ని కారణాలతో ఆమె సినిమా నుంచి తప్పుకుందని తెలుస్తుంది. దాంతో ఆమె ప్లేస్ లోకి దివ్యాంక కౌశిక్ ను తీసుకున్నారట. ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో. అలాగే ఫిలిం సర్కిల్స్ లో వైరల్ గా మారింది. మజిలీ సినిమా నాగ చైతన్య కెరీర్ లోనే వన్ ఆఫ్ ది బిగెస్ట్ హిట్ గా నిలిచింది.



## వర్షాకాలంలో కామెర్ల ముప్పు.. కాలేయానికి ఈ జాగ్రత్తలు మస్ట్



వర్షాకాలంలో కాలేయానికి ముప్పు పొంచి ఉంటుంది. కలుషితమైన నీరు, ఆహారం ద్వారా హెపటైటిస్ %ూ, జు% వంటి వ్యాధులు వ్యాపిస్తాయి. ఇది కామెర్లకు దారితీసి కాలేయాన్ని దెబ్బతీస్తుంది. వర్షాకాలంలో కాలేయ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపడం అవసరం.హెపటైటిస్ %ూ%, హెపటైటిస్ %జు% కలుషితమైన ఆహారం, నీటి ద్వారా వ్యాపిస్తాయి. వర్షాకాలంలో వరదలు, మురుగునీరు కలియడం వల్ల నీటి వనరులు కలుషితమవుతాయి. దీని ద్వారా ఈ వైరస్‌లు సులభంగా వ్యాప్తి చెందుతాయి. ఈ ఇన్ఫెక్షన్లు కాలేయ వాపుకు (ఇన్‌ఫ్లమేషన్) దారితీస్తాయి. దీనివల్ల కామెర్లు, అలసట, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయి. సకాలంలో చికిత్స అందించకపోతే, కాలేయం తీవ్రంగా దెబ్బతినవచ్చు.

వర్షాకాలంలో కాలేయాన్ని కాపాడుకోవడానికి కొన్ని జాగ్రత్తలు:

సురక్షితమైన నీరు: కాచి చల్లార్చిన నీటిని తాగండి లేదా ఫిల్టర్ చేసిన నీటిని ఉపయోగించండి. వీధిలో విక్రయించే పానీయాలకు దూరంగా ఉండండి.శుభ్రమైన ఆహారం: తాజాగా వండిన ఆహారాన్ని మాత్రమే తినండి. పచ్చి సలాడ్‌లు, కట్ చేసిన పండ్లు, వీధి ఆహారాలకు దూరంగా ఉండండి. పండ్లను, కూరగాయలను బాగా కడిగి ఉపయోగించండి.వ్యక్తిగత పరిశుభ్రత: ఆహారం తినే ముందు, తర్వాత, టాయిలెట్‌కు వెళ్ళిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోండి.పారిశుధ్యం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం ముఖ్యం. ఇది దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను కూడా నివారిస్తుంది. లక్షణాలు గుర్తింపు: కామెర్లు, తీవ్రమైన అలసట, కడుపు నొప్పి, ముదురు రంగు మూత్రం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించండి. వర్షాకాలంలో కాలేయ ఆరోగ్యంపై దృష్టి సారించడం ద్వారా తీవ్రమైన వ్యాధుల బారిన పడకుండా మిమ్మల్ని మీరు కాపాడుకోవచ్చు.

## బీపీ నియంత్రణకు కొత్త టెక్నిక్.. ఉప్పు కాదు.. అరటిపండే ముఖ్యం



శరీరంలో సోడియం, పొటాషియం రెండూ ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లు. ఇవి శరీరంలో విద్యుత్ సంకేతాలను నియంత్రిస్తాయి, కండరాల కదలికలను ప్రేరేపిస్తాయి, ద్రవ స్థాయిలను నియంత్రిస్తాయి. ఈ రెండూ ఆహారం ద్వారానే శరీరానికి అందుతాయి. సోడియం కణాల వెలుపల పనిచేస్తుంది. శరీరంలో నీటిని నిలుపుదల చేసి, రక్తనాళాలపై ఒత్తిడి పెంచి రక్తపోటును పెంచుతుంది. పొటాషియం కణాల లోపల ఉండి, మూత్రపిండాలను ప్రేరేపించి రక్తం నుండి సోడియంను తొలగిస్తుంది. తద్వారా సోడియం స్థాయిలను తగ్గించి, అధిక రక్తపోటు దుష్ప్రభావాల నుండి శరీరాన్ని రక్షిస్తుంది.పొటాషియం పెంచితే బీపీకి చెక్.. రక్తపోటును తగ్గించే పొటాషియం సామర్థ్యం గురించి కొంతకాలంగా తెలుసు. అయితే, అమెరికన్ జర్నల్ ఆఫ్ ఫిజియాలజీ అండ్ రీనల్ ఫిజియాలజీ అధ్యయనం సోడియం, పొటాషియంల మధ్య పరస్పర చర్యలను, ఆరోగ్య ప్రయోజనాలను పొందడానికి అవసరమైన నిష్పత్తిని పరిశీలించింది. పరిశోధకులు ఆశ్చర్యకరమైన విషయాలు కనుగొన్నారు. సోడియం తగ్గించడం కంటే ఆహారంలో పొటాషియం పెంచడం రక్తపోటుపై ఎక్కువ రక్షణాత్మక ప్రభావాన్ని చూపుతుందని పరిశోధన వెల్లడించింది."సాధారణంగా, అధిక రక్తపోటు ఉన్నప్పుడు ఉప్పు తక్కువ తినమని సలహా ఇస్తారు," అని అధ్యయన రచయితలలో ఒకరైన వాటర్‌లూ యూనివర్సిటీకి చెందిన అనితా లేటన్ తెలిపారు. "అరటిపండ్లు లేదా బ్రోకలీ లాంటి పొటాషియం అధికంగా ఉన్న ఆహారాలను మీ ఆహారంలో చేర్చుకోవడం, సోడియంను తగ్గించడం కంటే రక్తపోటుపై మంచి సానుకూల ప్రభావాన్ని చూపుతుందని మా పరిశోధన సూచిస్తుంది." ప్రపంచవ్యాప్తంగా దాదాపు మూడింట ఒక వంతు పెద్దలను అధిక రక్తపోటు ప్రభావితం చేస్తుంది. ఇది గుండె జబ్బులు, మూత్రపిండాల వ్యాధులు, మతిమరుపు లాంటి అనేక పరిస్థితులకు ప్రమాద కారకం. పురుషులలో అధిక రక్తపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ అధ్యయనం ప్రకారం, రక్తపోటుపై పొటాషియం రక్షణాత్మక ప్రభావం పురుషులలో మరింత స్పష్టంగా ఉంది.పొటాషియం అధికంగా ఉన్న ఆహారాలు

అరటిపండ్లలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. ఒక అరటిపండులో 400 మిల్లీగ్రాముల పొటాషియం ఉంటుంది. అరటిపండు తినడం ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. ఇందులో పీచు పదార్థం అధికం. ఇది ప్రేగు కదలికలను మెరుగుపరుస్తుంది, బరువును నియంత్రించడంలో సహాయపడుతుంది. రక్తనాళాలు, గుండెకు నష్టం జరగకుండా రక్షించే విటమిన్ బి6 కూడా అధిక స్థాయిలో ఉంటుంది. అరటిపండ్లు రుచికరమైనవి, పచ్చిగా, స్మూతీలలో లేదా అరటిపండు రొట్టెగా కూడా తినవచ్చు.అయితే, మరీ ఎక్కువ అరటిపండ్లు (రోజుకు మూడుకు మించి) తినకుండా చూసుకోవడం ముఖ్యం. ఆరోగ్యకరమైన మోతాదులో పొటాషియం ప్రయోజనకరంగా ఉన్నప్పటికీ, అధిక పొటాషియం హైపర్‌కలేమియా అనే పరిస్థితికి దారితీస్తుంది. ఇది మూత్రపిండాల పనిచేయని వారికి ప్రమాదకరం. "అరటిపండ్లు తినే విషయంలో స్థిరత్వం ముఖ్యం. అప్పుడప్పుడు ఎక్కువ తినడం కంటే క్రమం తప్పకుండా, మితంగా తీసుకోవడం మంచిది," అని ఇంటిగ్రేటివ్ మెడిసిన్ ఫిజిషియన్ ఏంజెలో ఫాల్కోన్ తెలిపారు.పొటాషియం అధికంగా ఉన్న ఇతర ఆహారాలలో అవకాడో, పాలకూర, చిలగడదుంప, నారింజ, సాల్మన్, ఆప్రికాట్లు, బ్రోకలీ ఉన్నాయి. ఈ రుచికరమైన, ఆరోగ్యకరమైన ఎంపికలను ఎలాంటి ఆహారంలోనైనా సులభంగా చేర్చుకోవచ్చు. రుచిని తగ్గించకుండానే గరిష్ట రక్తపోటు ప్రయోజనాలను అందిస్తాయి.

## హోటల్ నుంచి బయటకు వెళ్లొద్దన్నారు': రోహిత్ సంచలన వ్యాఖ్యలు



టీ20 ప్రపంచకప్ 2024లో చిరకాల ప్రత్యర్థులైన భారత్-పాకిస్తాన్ మధ్య జరిగిన మ్యాచ్ ఎంత ఉత్కంఠను రేపిందో అందరికీ తెలిసిందే. అయితే, ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌కు ముందు, తెరవెనుక జరిగిన కొన్ని సంచలన విషయాలను టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. ఆ మ్యాచ్‌కు ముందు తమకు భద్రతా ముప్పు ఉందని, దాని కారణంగా ఆటగాళ్లను హోటల్ గదులకే పరిమితం చేశారని రోహిత్ తెలిపారు.భద్రతా ఆందోళనల మధ్య భారత్-పాకిస్తాన్ మ్యాచ్.. న్యూయార్క్‌లోని నాసావు కౌంటీ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో భారత్ మొదట బ్యాటింగ్ చేసి కేవలం 119 పరుగులు మాత్రమే చేయగలిగింది. అయినా, భారత బౌలర్లు అద్భుతంగా రాణించి పాకిస్తాన్‌ను 113 పరుగులకే కట్టడి చేసి 6 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విజయాన్ని అందించారు. అయితే, ఈ మ్యాచ్‌కు ముందు తమకు ఎదురైన పరిస్థితులను రోహిత్ 'జియోహాట్‌స్టార్'లో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో పంచుకున్నారు."భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌కు ముందు, మాకు ఒక ముప్పు ఉందని, ఏదో జరుగుతోందని చెప్పారు. అందుకే, మ్యాచ్‌కు రెండు రోజుల ముందు మమ్మల్ని హోటల్ నుంచి బయటకు వెళ్లడానికి అనుమతించలేదు. అక్కడి నుంచే హీట్ వాతావరణం మొదలైంది" అని రోహిత్ శర్మ వివరించారు. భద్రతా కారణాల దృష్ట్యా ఆటగాళ్లంతా తమ హోటల్ గదుల్లోనే ఉండాల్సి వచ్చిందని, ఆహారాన్ని కూడా గదులకే ఆర్డర్ చేసుకున్నామని తెలిపాడు.హోటల్ నిండా అభిమానులు, మీడియా హడావిడి.."హోటల్ మొత్తం అభిమానులు, మీడియా జనాలతో నిండిపోయింది, కదలడం కూడా కష్టం అయ్యింది. అప్పుడే ఇది సాధారణ మ్యాచ్ కాదని, ఏదో ప్రత్యేకమైనది జరగబోతోందని అర్థమైంది" అని రోహిత్ పేర్కొన్నాడు. స్టేడియం దగ్గరికి వెళ్లగానే, భారత అభిమానులు, పాకిస్తాన్ అభిమానులు కలిసి డ్యాన్స్ చేస్తూ, ఆనందిస్తూ పండుగ వాతావరణం కనిపించిందని చెప్పుకొచ్చాడు. ఈ వ్యాఖ్యలు మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు ఎదుర్కొన్న తీవ్రమైన భద్రతా ఆందోళనలను వెల్లడిస్తున్నాయి. ఈ ముప్పు స్వభావం గురించి రోహిత్ స్పష్టంగా చెప్పనప్పటికీ, భద్రతా అధికారులు విధించిన కఠినమైన ఆంక్షలు ఆ పరిస్థితి తీవ్రతను సూచిస్తున్నాయి.పంత్ ఇన్నింగ్స్, బుమ్రా అద్భుతం..భారత్-పాకిస్తాన్ మ్యాచ్‌లు ఎప్పుడూ ఉత్కంఠగా, భావోద్వేగంగా ఉంటాయని, అభిమానులకు, ఆటగాళ్లకు చాలా ముఖ్యమైనవని రోహిత్ అభిప్రాయపడ్డారు. ఈ మ్యాచ్‌లో రిషబ్ పంత్ 31 బంతుల్లో 42 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కఠినమైన పిచ్‌పై అతని ఇన్నింగ్స్ 70 పరుగులు చేసినంత విలువైనదని రోహిత్ ప్రశంసించాడు. చివరికి, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ అద్భుతమైన బౌలింగ్‌తో భారత్ అసాధారణ విజయాన్ని సాధించింది. ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో ఒక మరపురాని మ్యాచ్‌గా నిలిచిపోయింది. రోహిత్ శర్మ చేసిన ఈ వ్యాఖ్యలు ఆ చారిత్రక మ్యాచ్ వెనుక ఉన్న ఒత్తిడిని, దానిని అధిగమించి భారత్ విజయం సాధించిన తీరును మరోసారి గుర్తుచేస్తున్నాయి.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..